
ప్రజాశక్తి
ఆదివారం 23 జూన్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఉల్లి, టమోటా ధరల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో ఉల్లిపాయలు, టమోటాల ధరలు పెరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టరు వారి చాంబర్‌లో జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఎండ వేడిమి ప్రభావంతో టమోటాలు, ఉల్లిపాయలతో పాటు ఇతర కూరగాయలు దిగుబడులు గణనీయంగా తగ్గాయని, దీంతో ధరలు పెరిగాయని, ప్రతిఏటా ఇదే పరిస్థితి నెలకొంటుందని అధికారులు జేసీకి వివరించారు. మార్కెటింగ్ శాఖ ఏడి అనితకుమారి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరమణ, తూనీకల కొలతల డిసి ఇసాక్, రైతు బజారు అధికారులు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న అధికారులు

సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ట చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉంటూ వాటి నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు , మండల వైద్యాధికారు లతో డయేరియా నియంత్రణ, సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. జిల్లాలో డయేరియా నియంత్రణపై మరింత విస్తృతంగా ప్రచారం చేసేందుకు చర్యలు తీసు కోవాలన్నారు. జిల్లాలో డయేరియా నియంత్రణకు ప్రణాళికలు తయారు చేయాలని కార్పోరేషన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో జిల్లాలో డయేరియా మరణాలు జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తాగునీరు కలుషిత మైన ప్రాంతాల్లో ప్రజలు నీటిని వినియోగించ కుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లాలో అర్బన్ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిడిఒలు, తాగునీటి పథకాలను పరిశీలించాలన్నారు. జిల్లాలో 0 నుండి5 సంవత్సరాల లోపు పిల్లలు డయేరియా మరణాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంటువ్యాధులపై ఇంటికి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని త్రాగునీటి రక్షిత పథకాలను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరచాలన్నారు తాగునీటి ట్యాంక్‌లు శుభ్రం చేసిన వెంటనే క్లోరినేషన్ చేయాలన్నారు. జిల్లాలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సంబంధిత అధికారులు నీటి నమూనాలు తీసి తప్పనిసరిగా పరీక్షలు చేయాలన్నారు.జిల్లాలో నీటి ఓవర్ హెడ్ టాంక్స్ మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాల న్నారు. జిల్లాలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, తాగునీటి ఆర్.ఒ ప్లాంట్లను తనిఖీలు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సిఇఒ కన్నమ నాయుడు, డిఎంహెచ్‌ఒ డాక్టరు ఎం. పెంచలయ్య, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం హరినారాయణన్

మీ నియోజకవర్గానికి మీరే బాస్‌లు..!

◆అధికారుల బదిలీల జాబితా సిద్ధం చేయండి

◆ఉన్నతాధికారుల నిర్ణయం బాబుదే

◆తాడేపల్లిలో ఉమ్మడి జిల్లా నేతల భేటి

"మీ యోజకవర్గానికి మీరే బాస్‌లు...ఒకరి నియోజకవర్గంలో ఒకరు జోక్యం చేసుకోకూడదు...బదిలీలైనా పనులైనా, బిల్లులైనా ఏదైనా అందరూ ఇలాగే నడుచుకోవాలి" అంటూ ఇటీవల భారీ మెజార్టీతో విజయం సాధించిన టిడిపి ఎంఎల్‌ఎలు శనివారం తాడేపల్లిలోని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో భేటి అయ్యారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన 10 మంది ఎంఎల్‌ఎలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఒకరి నియోజకవర్గంలో జోక్యంలో మరొకరు జోక్యం చేసుకోకూడదు. ప్రతి విషయంలోనూ స్థానిక ఎంఎల్‌ఎనే ఆ నియోజకవర్గానికి బాస్‌గా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఐదేళ్ల నుంచి అధికారానికి దూరంగా ఉండి, బదిలీలు, వనులు, నిధులు వంటి విషయాల్లో కొత్తగా ఎన్నికైన ఎంఎల్‌ఎలు ఆత్రుత్తగా ఉన్నారు. కీలకంగా సాగిన ఈ సమావేశంలో అందరూ ఐక్యంగా పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది..



మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంపి వేమిరెడ్డి భేటి అయిన దృశ్యం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీల తరపున గెలిచిన ఉమ్మడి జిల్లాలోని పది మంది ఎంఎల్‌ఎలు, తాడేపల్లిలోని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో భేటి అయ్యారు. పలు విషయాలపై చర్చించుకున్నారు. అందరం కలిసి పనిచేయాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో ఎవరి నియోజకర్గంలో వారే అన్ని చూసుకోవాలి. ఒకరు ప్రాంతంలో ఇంకొకరు ఏ విషయంలోనూ జోక్యం చేసుకోకుండా చూసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గత ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి ఇదే అంశాన్ని ఎంఎల్‌ఎలకు చెప్పడంతో ఏం జరిగిందో చూశారు. ఎవరి ప్రాంతంలో ఉన్న సహజవనరులు వారు దోచుకున్నారు. ఇసుక, గ్రావెల్, జగన్న ఇళ్ళు, ఇంటి స్థలాలు, సిలీకా, మట్టి, రియల్ ఏస్టేట్ దందా అంతా ఎంఎల్‌ఎలే చూసుకున్నారు. ఇద్దరు మంత్రులు ఉన్నా తమ నియోజకవర్గాలకు మాత్రమే పరిమితమయ్యారు. క్లర్క్ బదిలీల నుంచి నియోజకవర్గ స్థాయి అధికారుల వరకు ఎంఎల్‌ఎల సిఫార్సు లేఖలు ఇస్తేనే బదిలీ అనడంతో కొందరు ఎంఎల్‌ఎలు వీటిని కూడా క్యాష్ చేసుకున్నారనే విమర్శలు వచ్చాయి. ఐదేళ్ల నుంచి టిడిపి కోసం నియోజకవర్గాల్లో నేతలు, కార్యకర్తలు పనిచేశారు. ఎన్నికల సమయానికి వైసిపి నుంచి విదేశాలను నుండి వచ్చి టికెట్ దక్కించుకున్నారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి విజయం సాధించారు. కొందరు అప్పులు తెచ్చిపెట్టినట్లు తెలిసింది. ఐదేళ్లు పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కనపెట్టి వైసిపి నుంచి వచ్చినవారికి అవకాశం ఇచ్చారని మా పరిస్థితి ఏమిటని కొందరు నేతలు ఆందోళన చెందుతున్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఆత్మకూరు ఎంఎల్‌ఎ ఆనం రామనా రాయణరెడ్డి, నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గూడూరు ఎంఎల్‌ఎ పాశం సునీల్‌కుమార్, కావలి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి, వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చారు. అప్పటి వరకు ఆ నియోజకవర్గంలో ఉన్న నేతలు పార్టీ పక్కనపెట్టి వారికి అవకాశం ఇచ్చింది. వైసిపి నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలను వెంట తెచ్చుకున్నారు. పార్టీలో తొలి నుంచి ఉన్న మా పరిస్థితి ఏమిటని జిల్లా నాయకులను ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఎంఎల్‌ఎలే అంతా చూసుకుంటారని చెబితే అసలైన టిడిపి, నాయకులు, కార్యకర్తలకు ఎవరు పనిచేస్తారంటూ గగ్గోలు పెడుతున్నారు.

బదిలీల జాబితా సిద్ధం చేయండి..!

రానున్న రోజుల్లో ప్రభుత్వానికి మంచిగా ఎవరు పనిచేస్తారో వారి జాబితా సిద్ధం చేసుకోవాలని అందరూ ఎంఎల్‌ఎల మాట్లాడినట్లు తెలిసింది. నియోజకవర్గ స్థాయిలో ఎంఎల్‌ఎనే జాబితా సిద్ధం చేసి, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో టిడిపి నేతలను ఇబ్బంది పెట్టిన వారిని పక్కన పెట్టాలని, ఇబ్బందులు పడ్డ అధికారులకు చేయూత ఇవ్వాలని, చెప్పినట్లు తెలిసింది. జిల్లా స్థాయి అధికారులు, ఉన్నతాధికారుల బదిలీ వ్యవహారం అంతా సిఎం చంద్రబాబు నిర్ణయం ప్రకారమే నడుచుకోవాలని చర్చించుకున్నట్లు తెలిసింది. ప్రభుత్వం వద్ద ఉన్న నిధుల పరిస్థితి గమ నించిన తరువాత జిల్లాలో ఏయే పనులు చేయాలనే విషయం తరువాత మాట్లాడుకోవాలని నిర్ణయిం చినట్లు తెలిసింది. ఈ సమావేశంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పి .నారాయణ, ఉమ్మడి జిల్లాలోని ఎంఎల్‌ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, (సర్వేపల్లి) కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్) పాశం సునీల్‌కుమార్ (గూడూరు) విజయశ్రీ (సూళ్లూరుపేట) కురుగుండ్ల రామకృష్ణ (వెంకటగిరి) వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (కోవూరు) కాకర్ల సురేష్ (ఉదయగిరి) కావ్య కృష్ణారెడ్డి (కావలి)తోపాటు ఇంటూరు నాగేశ్వరరావు (కందుకూరు) సమావేశంలో పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని రంగనాయకుల పేటలో జరిగిన అగ్ని ప్రమాదం బాధాకరమని జనసేన పార్టీ జిల్లా నేత నూనె మల్లికార్జున యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఆ ప్రాంతంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదం పట్ల ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధితులను ఎన్‌డిఎలో భాగస్వామ్యమైన జనసేన పార్టీ బాధితులకు అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదం విషయం తెలుసుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని నూనె మల్లికార్జున యాదవ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ జాతి మీడియా అధికార ప్రతినిధి వేముల పాటి అజయ్ కుమార్ సూచనల మేరకు నూనె మల్లికార్జున యాదవ్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బాధితులకు నిత్యవసర సరుకులు కూరగాయలు అందజేశారు. జనసేన పార్టీ నాయకులు శ్రీరామ్, వీర మహిళ నాగరత్నం, వై రవికుమార్, మేకల ప్రసాద్ యాదవ్, గుర్రం కిషోర్, పేయ్యల పవన్ కుమార్, భారతి, హసీనా, మహేష్ ,గోపాల్, జిమ్ విష్ణు ఉన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న నాయకులు

24న 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రతి సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా నిలిపివేసిన 'స్పందన' కార్యక్రమం స్థానంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక పేరుతో ఈనెల 24వ తేదీ సోమవారం నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇక నుంచి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి కలెక్టరేట్‌లో తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని చెప్పారు.ఆయా శాఖల అధికారులందరూ తమ పరిధిలోని అర్జీలను మీకోసం వెబ్ సైట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారులందరూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

వెండి కిరీటం బహూకరణ

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న జ్ఞాన సాయి బాబా దేవాలయంలోని బాబా విగ్రహానికి ఒక ఉద్యోగి వెండి కిరీటం చేయించి భక్తిని చాటుకున్నారు. కాలేజీ స్థాపన నుంచి 20 ఏళ్లకు పైగా గర్ల్స్ హాస్టల్ పర్యవేక్షకురాలుగా ఉన్న నరసమ్మ వెండి కిరీటం బహుకరించి తన భక్తిని చాటుకు న్నారు. ఆమె వికలాంగురాలిగా ఉన్నా, జీతంలో బాబాకు కిరీటం చేయించాలని తలచి నెల నెలా కొంత పొదుపు చేసి తన కోర్కెను నెరవేర్చుకోవడం హర్షనీయమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వామికి వెండి కిరీటం చేయించడం తన శక్తి మించిన దయినా, బాబా పట్ల ఉన్న అచంచల భక్తి విశ్వాసం తన సంకల్పాన్ని నెరవేర్చిందని నరసమ్మ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



పవన్‌కళ్యాణ్‌కు ధన్యవాదాలు

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్ర రాష్ట్రం కోసం నిస్వార్థంగా ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని గూర్చి అసెంబ్లీ సాక్షిగా అమరజీవి త్యాగాన్ని కొనియాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు ఆర్యవైశ్యుల తరపున ధన్యవాదాలు తెలిపాఉ. గతంలో కూడా పవన్ కళ్యాణ్ అనేకమార్లు, అనేక సభల్లో అమర జీవి త్యాగాన్ని కొనియాడారని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ చదువుకునే సమయంలో తన తోటి ఆర్యవైశ్య మిత్రుడైన నీలిశెట్టి చెంచు రమేష్ తమకు పుస్తకాలను చదువుకోటానికి ఇచ్చేవారని ఆర్యవైశ్యుల సేవాగుణాన్ని కొనియాడారు.



మంత్రి పార్థసారథితో చర్చిస్తున్న నాయకులు

'బుర్రా' మాతృమూర్తి అంత్యక్రియలు

హాజరైన మంత్రి 'కొలుసు'

ప్రజాశక్తి-కందుకూరు :మాజీ ఎంయల్ఎ, కందుకూరు వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూధన్ యాదవ్ మాతమూర్తి బుర్రా లక్ష్మమ్మ అంత్యక్రియల శనివారం ప్రకాశం జిల్లాలో జరిగాయి. బుర్రా వియ్యంకుడు, రాష్ట్ర గహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు ప్రార్థసారధి హాజం˘య్యారు. బుర్రా మధుసూధన్ యాదవ్‌ను పరామర్శించారు. ఇంకా అంత్యక్రియల్లో పాల్గొన్నవారిలో జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు. కిషోర్, కందుకూరు, కనిగిరి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో టిడిపి విధ్వంస పాలన

వైసిపి నేతలు, కార్యకర్తలే టార్గెట్ -మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన అతి కొద్ది రోజుల్లోనే వైసిపి నాయకులమీద, కార్యకర్తలమీద, సానుభూతి పరుల మీద దాడులు ప్రారంభించి విధ్వసం పాలన సాగిస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒక పక్క తీవ్రమైన దాడులు కొనసాగిస్తూ, విధ్వంసం సృష్టిస్తూ, ఆస్తులను హరించి వేస్తూ, అన్ని రకాలుగా మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేసే విధంగా ఈ దాడులు సాగుతున్నాయన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలోని తోటపల్లి గూడూరు మండల పరిధిలోని కోడూరు గ్రామానికి చెందిన ఆక్వా రైతు అయిన కావలిరెడ్డి రంగారెడ్డికి సంబంధించి సుమారుగా రూ.50 లక్షల విలువ చేసేటటువంటి 'ఏరియేటర్స్' ఉన్న గోదామును దుండగులు ధ్వంసం చేశారన్నారు. టిడిపికి చెందిన నాయకులు గడిచిన కొద్ది రోజులుగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. అనేక సందర్భాలల్లో పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే గాయపడిన వారిని, బాధితులను పోలీసు స్టేషన్‌లో ఉంచుకోని టిడిపి నాయకులను పిలిపించుకోని ఫిర్యాదు తీసుకోని ఎవరైతే భాధితులున్నారో, గాయపడి ఉన్నారో వారిపై హత్యాప్రయత్నం కేసు నమోదు చేసే పరిస్థితికి ఈ ప్రభుత్వం సిద్ధపిందన్నారు. ఇది ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు సంబంధించి దారుణంగా ఆస్తులను తగుల బెట్టి వారిని ఆర్థికంగా నష్టపరచాలన్న ఆలోచన చేయడంతోపాటు ప్రభుత్వ ఆస్తులను సైతం ధ్వసం చేస్తున్నారన్నారు. కోడురు పంచాయతీకి చెందిన ఒక ట్రాక్టరును సైతం టిడిపి దుండగులు తగులబెట్టారన్నారు. ఆక్వా పంట సాగుబడి చేస్తున్న రైతుల పొలాల్లోకి వెళ్ళి విషం కలుపుతున్నారన్నారు. ఇటువంటి సంస్కృతిని ఇప్పటి వరకు ఎక్కడా చూడలేదన్నారు. కంటేపల్లి ప్రాంతంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి సంబంధించిన ఇటుకల తయారు చేసే పరిశ్రమను తొలగించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ఈ స్థలం ప్రభుత్వానికి సంబంధించినదని,ప్రయివేట్ వ్యక్తులు వెళ్ళి తొలగించడం ఎంత వరకు న్యాయమన్నారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా ప్రయివేట్ వ్యక్తులు వెళ్లి ఇటువంటి విధ్వంసాలకు పాల్పడితే రేపు ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఎవరి ఆస్థులకు రక్షణ ఉండదని, ఈ విధ్వంసం కొనసాగుతుందన్నారు. వైసిపి నాయకులకు, కార్యకర్తలకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామన్నారు. ఎవరికైతే నష్టం జరిగిందో..ఎవరి ద్వారా అయితే నష్టం వాటిల్లిందో..తమవల్లేనే ఈ ఘటన చోటు చేసుకుందని సంకలు గుద్దుకుంటున్నారో వారందరూ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



పాదయాత్రను ప్రారంభిస్తున్న దృశ్యం

టిడిపి నాయకుల పాదయాత్ర

ప్రజాశక్తి - లింగసముద్రం

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డి పాలెం గ్రామం నుంచి శ్రీ మాలకొండ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి శనివారం ఉదయం పాదయాత్ర చేశారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షతో నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి సందర్భం, కొణిదెల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన సందర్భం, కందుకూరు నియోజకవర్గం లో రెండు దశాబ్దాల తర్వాత ఇంటూరి నాగేశ్వరరావు భారీ మెజారిటీతో విజయం సాధించడంతో మొక్కులు చెల్లించుకునేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిమానం చాటుకున్నారు. ఈ పాదయాత్ర తిమ్మారెడ్డి పాలెం గ్రామం నుంచి బయలుదేరి వెంగలాపురం మీదుగా వలేటి వారి పాలెం చేరుకొని మాలకొండకు చేరుకుంది. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి మధు టిడిపి నాయకులు కొండ్రెడ్డి మాల్యాద్రి రెడ్డి,గజ్జి వెంకటేశ్వర్లు,పూరిమిట్ల మాల్యాద్రి, మద్దు బాలకోటయ్య, పొలిమేర వెంకట కొండయ్య,రామన ఓంకారం,సురపరెడ్డి సుధాకర్, లింగరెడ్డి మస్తాన్ రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన 'చిరు' అభిమానులు

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సినీ హీరో చిరంజీవి అభిమానులు శనివారం మొక్కలు నాటారు. భూగోళం వేడి ఎక్కకుండా చల్లబరచాలనే ఉద్దేశ్యంతో మెగాస్టార్ చిరంజీవి పిలుపుమేరకు పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అభిమానులు చేపట్టారు. ఎంపిడిఒ వై వెంకటేశ్వర్లు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రామ్మోహన్రావు చిరంజీవి పాల్గొన్నారు.





ర్యాలీ చేపట్టిన దృశ్యం

పలుచోట్ల నేను బడికి పోతా..!



తోటపల్లి గూడూరు మండలంలో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

డ్రాప్ ఔట్ పిల్లలను తిరిగి స్కూల్లో చేర్పించడమే "నేను బడికి పోతా" కార్యక్రమం లక్ష్యం అని మండల విద్యాశాఖాధికారి సన్నపురెడ్డి వేణు గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం నేను బడికి పోతా కార్యక్రమంపై సమన్వయ సమావేశం జరిగింది. ఎంపిడిఒ బాలాజీ అధ్వర్యం లో జరిగిన ఈ సమావేశంలో ఎంఇఒలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమన్వయ సమావేశం జరిగింది. ఎంఇఒ వేణుగో పాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 6-14 ఏళ్ల వయసు గల పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం నేను బడికి పోతా కార్యక్రమం అమలు ఎంఇఒ 2 జయరామ నాయుడు, హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు సుబ్బారెడ్డి, సురేంద్ర, సీఆ ర్పీలు, వెల్ఫేర్ అసిస్టెంటు పాల్గొన్నారు.

ఉలవపాడు : నేను బడికి వస్తా కార్యక్ర మంలో భాగంగా కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులతో చిల్డ్రన్స్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు ఉప విద్యాశాఖాధికారి ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరేడు గ్రామంలో ప్రజల్లో చైతన్య కలిగించటం బడికి రాని విద్యార్థులను మరల బడిలో చేర్పిస్తే కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల ఎన్నో అవకాశాలు ఉన్నాయని పాఠశాలలో అనేక రకాల మౌలిక వసతులు ఉన్నాయని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు చదువుకోడానికి ఉండవు అని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి పి వి రమణయ్య మాట్లాడారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు శ్రీనివాసరావు, పి.డి ఒగుపోయిన శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.



ఉలవపాడు మండలంలో..

పందలపాడులో ఎంఆర్‌పిఎస్ ర్యాలీ

ప్రజాశక్తి-కందుకూరు :ఉద్యమం ప్రారంభించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హలో మాదిగ ఛలో వరంగల్ అనే నినా దంతో జులై 7వ తేదిన వరంగల్ లో జరిగే మాదిగల ఆత్మ గౌరవ మహా కవాతును జయప్రదం చేయడం కోసం మంద కష్ణమాదిగ ఆదేశాల మేరకు పందలపాడు గ్రామంలో మాదిగల ఆత్మగౌరవ సన్నాహక కవాతును నిర్వహించినట్లు ఎం అర్పియస్ మాజీ జిల్లా అధ్యక్షులు వర్ల దేవదాసు మాదిగ తెలిపారు. వారు మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ ఎంఆర్‌పిఎస్ పోరాటం మాదిగలకు తో పాటు సమాజానికి మేలు చేసిందన్నారు. ఎంఎఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ కాంతారావు మాదిగ, నాయకులు రాజేష్ నరేష్,కిషోర్, మహేంద్ర విల్సన్, బాలయ్య, కిరణ్, రూబెన్, పిరాజా చింటు, జోహర్ష్, జస్వంత్ పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

యోగ ద్వారా ఆరోగ్యం, మనశ్శాంతి, ఆత్మ నిబ్బరం కలుగుతుందని జిల్లా పి.హెచ్.పి అసోసియేషన్ అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. శనివారం, మూలాపేటలోని సత్య సాయి ధ్యాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యోగా వల్ల స్థిరమైన ఆలోచనలు కలుగుతాయని, షుగర్, బిపి, థైరాయిడ్ లాంటి జబ్బులకు దూరంగా ఉండచొచ్చని అభిప్రాయపడ్డారు. జిల్లా పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పీ.హెచ్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, న్యాయవాది పి. రమాదేవి ఉన్నారు.

కొనసాగుతున్న చలివేంద్రం

ప్రజాశక్తి-కావలి

కావలి తుమ్మలపెంట బస్సు స్టాండ్ సెంటర్ లో చేపల మార్కెట్ పక్కన అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం గత 78రోజులుగా దిగ్విజయంగా కొనసాగుతుంది. ఈ చలివేంద్రంలో రోజుకు 25 క్యాన్లనీటిని దాతల సహకారంతో ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. "అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్"అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా. సమీపంలో ఎక్కడా నీరు దొరకని ప్రాంతంలో చలివేంద్రం పెట్టి, కావలి గ్రామీణ ప్రాంత ప్రయాణికులు, చేపల మార్కెట్కు వచ్చే పురజనులకు, తీరప్రాంత మత్స్యకారులకు గొంతు తడారి పోకుండా ఈ చలివేంద్రం నడుపుతున్న ఈ సంస్థ ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. శనివారం తాగునీటి దాత రెడ్ క్రాస్ చైర్మన్ డాకారపు రవి ప్రకాష్ అని, అయన దాతృత్వానికి ఖాదర్ బాషా అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ తాగునీటి చలివేంద్రం వేసవి పూర్తి అయ్యేదాకా చలివేంద్రం నిర్వాహకులకు దాతలు, మునిసిపల్ అధికారులు సహకరించి, కొనసాగేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



50 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు రూరల్ మండలం, చెర్లోఎడవల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ప్రమీల మాదమాల ఎంబీబీఎస్ ఎండి(యు ఎస్ ఏ) 150 మంది రోగులను పరీక్షించారు. వారికి తగిన పరీక్షలు చేసి ఉచితంగా మందులను ఇచ్చారు. ముఖ్యంగా బీపీ , షుగర్ వ్యాధిగ్రస్తులకు మూడు నెలలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. ఈ శిబిరాన్ని మాజీ సర్పంచ్ కేతా విజయభాస్కర్ రెడ్డి నిర్వహించినారు. దీనికి సరిపడా మందు లను ఆలంబన ఫౌండేషన్- ఇండియా అందజేశారు. ఈ శిబిరంలో చెర్లోఎడవల్లి సచివాలయ సిబ్బంది మాధురి ప్రతిమ, సుప్రజ,రషీద,ఉష పాల్గొన్నారు.ఈ శిబిరానికి కామిరెడ్డి అశోక్, అల్లంపాటి ధనుంజయ రెడ్డి,పిడుగు మోహన్, కోలా హజరత్తయ్య, బి.ఎస్.ఆర్. హాస్పిటల్ స్టాఫ్ పెంచలయ్య సహాయ సహకారాలు అందించారు. ఈ వైద్య శిబిరానికి అడిగిన వెంటనే హై స్కూల్లో పర్మిషన్ ఇచ్చిన హెడ్ మాస్టారు , ఎంఇఒలకు కేతా విజయభాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. 2015వ సంవత్సరం నుంచి ప్రతి మూడు, నాలుగు నెలలకు ఒకసారి ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు.. ఈ వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించిన అందరికీ మాజీ సర్పంచ్ కేతా విజయభాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.


ఉచితంగా మందులు అందజేస్తున్న దృశ్యం

ఎన్.ఎస్ఎస్. వలంటీర్లకు అభినందన

ప్రజాశక్తి-కావలి.

కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలోని ఎన్.ఎస్.ఎస్ వలంటీర్స్ జి.దీక్షిత, ఎం.ఆకాంక్ష ఇటీవల జరిగిన కర్ణాటక లోని బెంగుళూరు సిటీ యూనివర్సిటీలో ఈ నెల 14 నుంచి 20వతేదీ వరకు నిర్వహించిన జాతీయ సమైక్య శిబిరంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా" బి.రవి కుమార్ మాట్లాడుతూ ఈ జాతీయ సమైక్య శిబిరంలో మా కళాశాల విద్యార్థులు చాలా ప్రతిభను కనబరిచారన్నారు. శిబిరంలో నిర్వహించిన అన్ని సేవా కార్యక్రమాల్లోనూ, సాంస్కృతి కార్యక్రమాల్లోనూ పోటీల్లోనూ ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు పోటీపడి అన్నిట్లో ముందు ముందున్నారని చెప్పి అ బి . న ం ది ం చారు.ఈసందర్భంగా కళాశాల డైరెక్టర్ పి. జానకి రామ్ మాట్లాడుతూ మహిళా వాలంటీర్లు పలు రకాల ఎన్ఎస్-ఎస్ కార్యక్రమాల్లో పాల్గొని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని తెలిపారు. కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ పి.వి.రావు మాట్లాడుతూ చదువుతోపాటు ఇలాంటి సామాజిక సహాయక ఉపయోగ పడేవి అత్యున్నత పరిస్థితిలో అవసరమైన కార్యక్రమాలను చేసే వాటిల్లో అతి ముఖ్యమైన పాత్ర వహిస్తుంది ఎన్.ఎస్.ఎస్ అని తెలిపారు.కార్యక్రమంలో నాక్ ప్రిన్సిపల్ ఎం.రవికాంత్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.వి.సాయి తేజ, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని అభినందించారు.


అభినందిస్తున్న దృశ్యం

పొలానికి రక్ష..భూసార పరీక్ష..

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులందరు భూసార పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరని కృషి విజ్ఞాన కేంద్రం విషయ నిపుణులు పంటల ఉత్పత్తి విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కె కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రైతులందరు అధిక దిగుబడులు ఆశించి విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడటం వలన భూమిలో పోషకాల సమతుల్యత అనేది లోపించిందన్నారు. భూసార పరీక్షలు చేయడం వలన భూమిలో అంటే మన పంట పొలాల్లో లోపించిన పోషకాలను తెలుసుకొని సరైన మోతాదుల్లో ఎక్కువ తక్కువ కాకుండా వేసుకోవచ్చన్నారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకోకుండా వాడిన రసాయన ఎరువులనే తరచుగా వాడి వాటి మోతాదును పెంచి మిగతా పోషక విలువలను తగ్గిస్తున్నారన్నారు.ఇలా చేయడం వల్ల పంట భూములు క్రమంగా నిస్సారమైపోయి తక్కువ దిగుబడి ఇచ్చే అవకాశాలు ఎక్కువఉన్నాయన్నారు. ఈ సమస్యలన్నింటికి భూసార పరీక్ష అనేది చక్కటి పరిష్కారమని తెలిపారు. జిల్లాలో మండలాల వారీగా భూసార పరీక్ష కేంద్రాలు అందుబాటులో ఉన్నందున భూసార పరీక్షల ఆధారంగా రైతు ఎరువుల వాడకంలో ప్రధానంగా మట్టి నమూనాను సేకరించడం అనేది కీలకమైనదన్నారు. అందువలన మట్టి నమూనాను సేకరించడం అనేది ముఖ్యమన్నారు. అందువలన మట్టి నమూనా సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తప్పక పాటించా లన్నారు . మొదటగా పొలంలో "వి" ఆకారంలో 15 సెం.మీ. వరకు పారతో గుంట తీసి, అందులో పైపొర నుండి కింది వరకు ఒక పక్కగా మట్టిని సేకరించి భూసార పరీక్షలు చేయాలన్నారు.

అధికారులతో సమావేశం

ప్రజాశక్తి-విడవలూరు

శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించి శనివారం అధికారులతో సమన్వయ సమావేశం తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆవుల వాసు దేవాదాయ శాఖ ఈఓ రామ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఈనెల 27 నుంచి ప్రారంభమై జులై 5 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 26న అంకురారోపణ, 27న ధ్వజారోహణ, 28న చిలక వాహనం, 29 హంస వాహనం, 30 పులి వాహనం, ఒకటో తారీకు శ్రావణ సేవ, 2న నంది సేవ, మూడో తేదీ రథోత్సవం, నాలుగో తేదీ కళ్యాణం, 5వ తేదీ తీర్థవాది ఆరో తేదీ ఏకాంత సేవ దొరుకుతాయన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు విద్యుత్ సదుపాయం వాటర్ సదుపాయ, సముద్రం దగ్గర టెంపరరీ స్థానపు గదులు వాటర్ సదుపాయం పోలీస్ భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాసులు, ఎస్ఐ రాజా, ఈఓ రామకష్ణ, ఆర్ఐ సిరాజ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారులు

ప్రజానుకూల పాలన సాగించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను అనుసరించకుండా ప్రజానుకూల పాలన సాగించాలని రైతుసంఘం రాష్ట్ర నాయకులు రాంభూపాల్ రెడ్డి అన్నారు. శనివారం రెండు రోజులు పాటు జరగనున్న సిఐటియు శిక్షణ తరగతులను శనివారం ప్రారంభించారు. తొలుత సిఐటియు జెండాను సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరవీరుల స్థూపానికి రెడ్ షెల్యూట్ చేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టేందుకు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వానికి వేరే వాళ్లను కలుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనికి ప్రధాన కారణం ప్రజావ్యతిరేక, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలే కారణమని అన్నారు. మతతత్వ రాజకీయాలను దేశ ప్రజలు ఎప్పుడూ ప్రోత్సహించరని, అందుకు నిదర్శనమే అయోధ్యలో బిజెపి ఓడిపోవడం అన్నారు. రాష్ట్రంలో గతంలో ఉన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం కూడా అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకోక కార్మిక వ్యతిరేక కార్యకలాపాలను చేపట్టడంతోనే ఈ రోజు ఆ పార్టీ అధికారం కోల్పోయిందన్నారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం ప్రజానుకూల, కార్మిక పాలన కొనసాగించాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సిఐటియు నాయకులకు శిక్షణ తర గతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికవర్గం భవిష్యత్తు, కర్తవ్యాలను పెంచేందుకు శిక్షణ తరగతులు నిర్వ హిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం కార్మికవర్గానికి ఉత్సాహం కలిగించేలా ప్రోత్స హిం చాలని, అలా కాకుండా కేంద్రంలోని మతోన్మాద పార్టీ 3వ సారి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ పార్టీ భావజాలంతో కాకుండా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం కార్మిక, కర్షక వర్గాలను ప్రోత్సహించా లన్నారు. మెట్ట నియోజకవర్గమైన ఆత్మకూరులోని నారంపేటలోని ఎంఎస్ఎంవి పార్కులో పరిశ్రమల ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు. ఇక్కడి వందలాది మంది కార్మికులు పొట్ట చేతపట్టి వలసలు వెళ్తున్నారని, అలాంటి వారి కోసం పరిశ్రమల ఏర్పాటుతో భవిష్యత్తు కలుగుతుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మిక, కర్షకులకు సైతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వంలో తమకు రావాల్సిన అన్ని హక్కులను పొందేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు సీఐటియు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తుననట్లు తెలిపారు అనంతరం కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు సిఐటియు శిక్షణ తరగతులు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవి శివప్రసాద్, అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్రాజు, మూలివెంగయ్య, ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్కు కృష్ణ ప్రసాద్, కష్ణమోహన్ , డివైఎఫ్ఐ నాయకులు నంద శీను, గద్దర్ బాబు ఎలక్ట్రికల్ సిటీ, వైద్య ఆరోగ్యశాఖ, ఎల్ఐసి, అంగన్వాడీ, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాంభూపాల్రెడ్డి

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటాం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోసం గత పది సంవత్సరాలు అండగా నిలిచి మా వెంట నడిచిన నాయకులు, కార్యకర్తలందరికి అండగా నిలిచేందుకే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రతినిధులం సమిష్టి కార్యాచరణ సిద్ధం చేసుకున్నామని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.శనివారం నెల్లూరు నగరంలో జరిగిన నెల్లూరురూరల్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సంక్షేమం కోసం, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరం సమిష్టిగా నిలబడాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తామందరితో చర్చించి ఇలా సమా వేశాలు ఏర్పాటు చేశామన్నారు. ఆయనకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. తొలి సమావేశం నెల్లూరురూరల్ నియోజకవర్గంలో మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఏ కార్యకర్త ఎలాంటి ఇబ్బంది పడినా, నష్టపోయినా వారందరికి తోడుగా నిలి చేం దుకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో సమావేశం కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆ మేరకు నెలలో రెండు పర్యాయాలు నియోజకవర్గాల్లో పర్యటించి నాయకులు, కార్యకర్తల సంక్షేమం కోసం అందరం నిలుస్తామని పేర్కొన్నారు.తాను రాజకీయా ల్లోకి వచ్చి రెండు సంవత్సరాలు మాత్రమే అయిందని, ఆత్మకూరు నియోజకవర్గంలో మా సోదరుడు కీర్తిశేషులు మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి గానీ, తాను గానీ ప్రతిపక్ష పార్టీల వారికి ఎటువంటి నష్టం కలిగించలేదన్నారు. నియోజకవర్గంలో కూడా అందరూ నాయకులను సమాన స్థాయిలోనే ఆదరించామన్నారు. రాబోయే రోజుల్లో అందరికి మంచి జరుగుతుందని, ఏ ఒక్క నాయకుడు, కార్యకర్త ఇబ్బందులు పడకుండా చూసే బాధ్యత మా అందరిపై ఉందన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డి

జిల్లాలో మారుతున్న సమీకరణలు

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీ జిల్లాలో అన్ని స్థానాల్లో విజయం సాధించడంతో రాజకీయ సమీకరణలు మార్పు అనివార్యమైపోయింది. నిన్నా మొన్నటి వరకు వైసిపి కార్యకర్తలుగా, నాయకులుగా వ్యవహరించిన వారు టిడిపి నాయకుల ఇంటివైపు క్యూ కడుతున్నారు. వైసిపిలో ఉన్న మేయర్ ఆ పార్టీకి రాజీనామా చేసి.. తమను క్షమించాలని, అక్కున చేర్చుకోవాలని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్రెడ్డిని వేడుకుంటూ విలేకర్ల సమావేశం నిర్వహించి బాహాటంగా కోరారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరించిన వైవి రామిరెడ్డి తన పదవికి రాజీనామా చేసి, రూరల్ వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆదాల ప్రభాకర్రెడ్డిపై బాహాటంగా విమర్శలు చేయడం కనిపించింది. తాము ప్రస్తుత రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి పక్షాన ఉన్న తమను బెదిరించి, భయపెట్టి మరీ వైసిపి కండువా కప్పి అంతటితో వదిలిపెట్టకుండా విమర్శలు చేయించారని, వైసిపి ఓటమి చెందడంతో పార్టీలోకి ఆహ్వానించిన నాయకులు ఎవరూ కనీసం ఫోన్ చేసినా స్పందించడం లేదు. తమను వాడుకొని అర్ధాంతరంగా రోడ్డుపై వదిలి పెట్టడం ఎంత వరకు న్యాయమంటూ కార్యకర్తలు, నాయకులకు ఫోన్ చేసి మరీ ఛివాట్లు పెట్టడం, దీనికి సంబంధించిన వాయిస్ రికార్డు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వైసిపికి చెందిన కొందరు విలేకర్ల సమావేశాలు నిర్వహించి తమకు ఇష్టం లేకపోయినా బెదిరింపులకు గురి చేసి వైసిపి కండువా కప్పి మరీ టిడిపి నేతలపై ఆరోపణలు చేయించారని, తప్ప చేశామని, టిడిపి నాయకులు తమను క్షమించాలని వేడుకుంటూ వేడుకుంటూ కోరుకున్నారు. మరి కొంత మంది ఎన్నికల సమయంలో తమను వాడుకొని పరాజయమైన అనంతరం తమను అర్ధాంతరంగా నడి రోడ్డులో విడిచిపోయారంటూ పత్రికలు ప్రకటనలు విడుదల చేశారు. రూరల్ నియోజక వర్గానికి పోటీ చేసి పరాజయం చెందిన ఆదాల ప్రభాకర్రెడ్డి కార్యకర్తల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తే ఎన్నికల్లో ఆయన వెంట నడిచిన 14 మంది కార్పొరేటర్లు డుమ్మా కొట్టారు. సమావేశానికి హాజరు కావాలని పిలిచి మరీ తనపై దాడికి పాల్పడ్డారంటూ మరొక నాయకుడు ఆరోపణ చేయడం కనిపించింది. బర్మాషల్ గుంట ప్రాంతంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో 14 ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. అంతే కాకుండా నాగలక్ష్మి (12) వికలాంగురాలు మంటల్లో చిక్కుకొని కాలిపోయి ఘటనా స్థలం వద్దనే కన్ను మూసింది. ఇంతటి దారుణం నగరంలో చోటు చేసుకుంటే బాధితులను వైసిపి నాయకులు పలకరించిన పాపాన పోలేదు. సిపిఎం, టిడిపి, జనసేన నాయకులు అగ్ని ప్రమాదం జరుగుతుందన్న సమాచారం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. బాధితులను ఓదార్చే ప్రయత్నం చేయగా, అధికార పార్టీకి చెందిన నాయకులు తమ అధినాయకత్వానికి సమాచారం అందజేశారు. సమాచారం తెలుసుకున్న మంత్రి నారాయణ తన సొంత నిదుల నుంచి బాధిత ఒకొక్క కుటుంబానికి రూ.15 వేల వంతున, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి రూ.15 వేలు వంతున నష్టపరిహారం అందజేశారు. ప్రమాదం జరిగిన మరుసటి రోజు ప్రభుత్వం నుంచి బాధిత ఒకొక్క కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును మంత్రి నారాయణ అందజేశారు.జనసేన నాయకుల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అదే విధంగా రెడ్క్రాస్ సంస్థ బాధిత కుటుంబాలకు టార్పాల్ పట్ట, నిత్యావసర వస్తువులు, వంట సామగ్రిని పంపిణీ చేశారు. బాదిత కుటుంబాలకు ప్రభుత్వం పక్కా ఇళ్ల నిర్మించి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని , అప్పటి వరకు టిడ్కో ఇళ్లలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను మంత్రి నారాయణ కోరారు. టమాటో, ఎర్రగడ్డల రేట్లు అమాంతంగా పెరిగిపోవడంతో ఆ రేట్లను కట్టుదిట్టం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తుందా.. లేక వైసిపి నాయకులపై, కార్యకర్తలపై ప్రతీకార చర్యలకు పాల్పడుతూ కాలం గడిపేస్తుందో వేచి చూద్దాం.

వీక్షణం

మాజీ మంత్రి కాకాణి ఆరోపణలు అవాస్తవం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వైసీపీ నాయకులు కావల్ రెడ్డి రంగా రెడ్డి ఆస్తులు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. స్థానిక టీడీపీ నాయకులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారంటూ మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డి చేసిన ఆరోపణలను టిడిపి నాయకులు శనివారం ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భం గా టీడీపీ సీనియర్ నాయకులు వీర బోయిన గంగాధర్, తదితరులు మాట్లాడుతూ కక్ష సాధింపులకు పాల్ప డేది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుస న్నారు. వైకాపా నేత కావల్ రెడ్డి రంగారెడ్డి రేకుల షెడ్డు ధ్వంసం పై తమ పార్టీ వారికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇటువంటి చర్యల ను తమ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహించరన్నారు. మాజీ మంత్రి కాకాణి వాస్తవాలు తెలుసుకోకుండా అనాలోచిత విమర్శలు చేయడం పద్ధతి కాదన్నారు. కాలిపో యిన పంచాయతీ ట్రాక్టర్ వైకాపా నేత రంగారెడ్డి తమ సొంత అవసరాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఎవరో చేసిన దుర్మార్గపు చ ర్య టిడిపి నేతలపై నెట్టడం దారుణమన్నారు. వైకాపా ఐదు సంవ త్సరాల పాలనలో తమ పార్టీ నేతలు, కార్యక ర్తలు, పోలీస్ కేసులు, వే ధింపులకు గురయ్యారన్నారు. అటవీ శాఖ భూమి అన్న కారణంతో తాము సాగు చేసుకుంటున్న రొయ్యల గుంటలను స్వయాన మాజీ మంత్రి కాకాణి ధ్వంసం చేయించి కోటి రూపాయలకుపైగా నష్టపరి చారని గంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పరిపాల నలో టీడీపీ నాయకులపై కక్ష సాధింపులకు పాల్పడిన మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డి ఇప్పుడు నీతులు చెబుతుండడం "దయ్యాలు వేదాలు వల్లించిన" చందం గా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నిక ల్లో ఓటమి తర్వాత మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డి సుభాషి తాలు పలుకు తుండడం విడ్డూరంగా ఉందని వి మర్శించారు. కావల్ రెడ్డి రంగారెడ్డి ఆస్తుల ధ్వంసం ఘటన పై పోలీసు లు వాస్తవాలు వెలికి తీసి దోషులను కఠినం గా శిక్షించాలన్నారు. సమా వేశంలో టిడిపి నేతలు ఊటుకూరు అవినాష్, కార్యకర్తలు, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు


బావిని పరిశీలిస్తున్న దృశ్యం

బావిని పరిశీలించిన డిపిఒ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని గుంత బజార్ కాలనీలో బట్టేపాడు బావిని డిపిఒ సుస్మితారెడ్డి, సీఈఓ రామానాయుడు శనివారం పరిశీలించారు. ఇటీవల గుంతబజారులో ప్రజలు వాంతులు, విరోచనాలతో బాధ పడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించు కున్నారు. కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి విషయాన్ని గురించి వివరించారు.కలెక్టర్ వెంటనే స్పందించి డిపిఒ, జెడ్పి సీఈఓను గ్రామానికి పంపించారు. బట్టేపాడు బావిని పరిశీలించి మండల అధికారులు, గ్రామ కార్యదర్శులకు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాజ్ మన్సూర్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళకు ఆదరణ.

ప్రజాశక్తి-బిట్రగుంట

. కావలిలోని ఒంగోలు బస్టాండ్ సెంటరులో మతిస్థిమితం లేని మహిళను పోలీసులు ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న బోగోలు మండలం, ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవానిలు చేరదీసి హక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆదరణకేంద్రం డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ మతిస్థిమితం లేక తన వివరాలు పూర్తిగా చెప్పలేక ఉందని మంచి వైద్యసేవలు అందించి కోలుకున్న తరువాత తన వారి దగ్గరకు పంపుతానని తెలియజేశారు.



దుస్తులు అందజేస్తున్న దృశ్యం

దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-కావలి.

పైలాన్ ను కూలగొట్టిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కావలి బి.జె.పి. పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం కావలి డిస్పి ఎం. వెంకట రమణను కలిసి ఫిర్యాదు చేశారు.గతంలో ఉన్న ఫిర్యాదు ఎఫ్.ఐ.ఆర్. 75/2020,తే.11-04-2020.కు కేసు ఏ దశలో ఉన్నదో తెలపాలని కోరారు.పైలాన్ను తొలగించి, మరుసటి రోజు అదే స్థలంలో ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసమంటూ శంఖుస్థాపన కూడా చేశారని తెలిపారు.ఈ దుశ్చర్యలో అప్పటి కావలి ఎం.ఎల్.ఏ.రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, అప్పటి డిఎస్పి.ప్రసాద్, అప్పటి ఎఎంసి. చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి, అప్పటి మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, వైసీపీ నాయకులు ఈ విధ్వంసంలో పాల్గొన్నారని పేర్కొన్నారు.పైలాన్ విధ్వంసంలో పాల్గొన్నవారందరిపై కేసు కట్టి, కఠినంగా శిక్షించాలని కోరారు. అందుకు డిఎస్పి.స్పందిస్తూ, తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లిలో అనంతపూరి గంగా భవాని ఉత్సవాలలో భాగంగా శనివారం సీతారాముల కళ్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ రాములవారి కళ్యాణం చూసేందుకు స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి భక్తులు కాయ కర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. భక్తులు తమ కోరికలు తీరాలని స్వామివారిని వేడుకున్నారు.


కళ్యాణం చేస్తున్న పూజారులు


వీడియో కాన్ఫరెన్స్ను వీక్షిస్తున్న దృశ్యం

డయేరియా నివారణపై జాగ్రత్తలు

ప్రజాశక్తి-ఉదయగిరి

డయేరియా నివారణ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం. హరినారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డయేరియా నివారణ మాసోత్సవాలపై కలెక్టర్ ఎం. హరి నారాయణన్ విద్య, వైద్య ఆర్ డబ్ల్యుఎస్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జులై ఒకటి నుంచి 30వ తేదీ వరకు జరిగే డయేరియా నివారణపై తీసుకోవాల్సిన చర్యలు, తదితర ప్రణాళికలు తయారుచేసి జిల్లా అధికారులకు నివేదిక అందించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య మండల అభివృద్ధి ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బాలకార్మికుల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి


బాల కార్మికుల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని లేబర్ అధికారులు హరిబాబు, వెంకటేశ్వర్లు నిర్వహించారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్ వారు సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దుకాణాలను వ్యాపార సము దాయాలను తనిఖీ చేసి షాపుల్లోని బాల కార్మికుని గుర్తించి యజమానికి హెచ్చరికలు జారీ చేశామన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను చేర్చుకుంటే బాల కార్మిక చట్టం ప్రకారం శిక్షకు అర్హులన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ అవుట్ రీచ్ వర్కర్ శైలజ, ఏ హెచ్ టి సిబ్బంది సతీష్ బాబు, రాంబాబు, పాల్గొన్నారు.


పరీక్ష సామగ్రిని అందజేస్తున్న దృశ్యం

నాణ్యమైన విద్యను అందించండి

ప్రజాశక్తి-వరికుంటపాడు

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు మండలంలోని తూర్పు చెన్నంపల్లి పాఠశాలలో ఆదర్శ సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మాజీ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గుడిపాటి కొండయ్య దాతృత్వంతో విద్యార్థులకు తమవంతుగా విద్యా సామగ్రిని అందించి చేయూతనందించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒలు సాహుద్దీన్, రమణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడిపాటి కొండయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి సంబంధిత విద్యాసామగ్రిని అందించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారంతా కూడా ఐఏఎస్, ఐపిఎస్ తదితర ఉన్నత స్థానాలలో రంగాలలో రాణిస్తారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కూడా నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తే తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించగలరన్నారు. కార్యక్రమంలో ఆదర్శ సేవా సంస్థ చైర్మన్ బక్క ఆదా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నేను బడికి పోతా'

ప్రజాశక్తి-కోవూరు

బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ బడిలో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారిని జి.వసంత కుమారి సూచించారు. మండల కేంద్రమైన కొడవలూరు ఎంఇఒ జి వసంతకుమారి, జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నేను బడికి పోతా కార్యక్రమం శనివారం నిర్వహించారు. హై స్కూల్ నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారులు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కొడవలూరు ప్రభుత్వ కార్యాలయం బజార్ సెంటర్లో సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొడవలూరు కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేరే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.